క్లుప్తంగా

అఖిల్ కుటుంబానికి ప్రిన్సిపాల్ పరామర్శ



మొగుళ్లపల్లి: వాగులో పడి మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన బండారి అఖిల్ కుటుంబాన్ని బుధవారం మోడల్ స్కూల్ చైర్మన్ దేవునూరి కుమారస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ హైమావతి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవికాలం వచ్చిందంటే సరదా కోసం ప్రతి ఒక్కరూ ఈతపై ఆసక్తి చూపడం సహజం అన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు తగిన అవగాహన కల్పించాలని వారి కదిలికపై నిఘా ఉంచాలన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే భరోసా

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గాజుల రాజ్ కుమార్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి పై నుంచి పడి గాయాలపాలై చికిత్స పొందాడు. దీంతో బుధవారం ఆయనను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ దేవేందర్ ఉన్నారు.

మహిళ మృతి

మహాముత్తారం: మండలంలోని కనుకునూర్ గ్రామానికి చెందిన యానక పెంటక్క(48) విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. ఇంటి ఆవరణలో తీగపై వేసిన దుస్తులు మంగళవారం రాత్రి తీసేక్రమంలో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే పెంటక్క మృతి చెందింది. అయితే ఎందుకు అలా జరిగిందని పరిశీలించగా.. దుస్తులు వేసే ఇనుప వైరుకు కరెంట్ సరఫరా జరిగిందని స్థానికులు గుర్తించారు. భర్త లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు మహాముత్తారం ఎస్సై సుధాకర్ తెలిపారు.

సీఐకి సన్మానం



చిట్యాల: చిట్యాల మండలానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దాసరపు వేణుచందర్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని సమస్యలపై చర్చించి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమేష్, మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెల, మండల ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు గడ్డం కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో పోలీసుల పాత్ర కీలకం



మహదేవపూర్: శాంతిభద్రతలతోపాటు ప్రజాసేవలో పోలీస్‌ల పాత్ర కీలకమని సీఐ కిరణ్ అన్నారు. సివిల్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని మారుమూల ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా ఆలోచిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు జీ58 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందిస్తున్నట్లు చెప్పారు. సైకిళ్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బాలిక ఆత్మహత్య



పలిమెల : మండల కేంద్రానికి చెందిన చౌదరి బానక్క (15) జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంత కాలంగా చదువు మానేసిన బానక్క ఇంట్లోనే ఉంటుంది. ఈ క్రమంలో జీవితం పై విరక్తి చెంది మంగళవారం ఉదయం పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు తల్లి అంకు పిటిషన్‌లో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి తల్లి అంకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ స్వాధీనం

చిట్యాల: మండలంలోని కాల్వపల్లి వైపు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై కృష్ణప్రసాద్ బుధవారం వెల్లడించారు. గిద్దె ముత్తారం గ్రామ శివారులో వాహన తనిఖీ చేస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న దాసరపు కుమార్ ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. అందుకుతండా గ్రామానికి చెందిన సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని, ఇసుక లోడు ట్రాక్టర్‌ను స్వాధీన పరచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



చిట్యాల: పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న జయప్రద

మల్హర్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ సీడీపీఓ రాధిక అన్నారు. పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని వల్లెంకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గర్భిణులు, బాలింతలు చిన్నారులు తోసుకోవాల్సిన పోషకాహారంపై రాధిక బుధవారం అవగాహన కల్పించారు. పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పోషణ్ పక్వాడా కార్యాక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. విటమిన్స్ బీ12, బీ17, పీచు పదార్థులు కలిగి ఉన్న చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, 6నెలలు దాటిన చిన్నారులకు అన్న ప్రసాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరస్వతి, సర్పంచ్ శనిగారపు రమేష్, కార్యాదర్శి కర్ణకంటి నరేష్, ఉపాధ్యాయులు కిష్ణవేణి, సత్యం, అంగన్‌వాడీ టీచర్లు సుగుణ, స్వప్న, వార్డు సభ్యురాలు మంజుల, అంగన్ వాడీ, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

మహాముత్తారం: పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులకు సూచించారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని నలగుంట మీనాజీపేట, పెగడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, మల్లీశ్వరి, శిరీష, రజిత, సారమ్మ, విజయ, అంగన్‌వాడీ ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

పలిమెల : మండలంలోని బూరుగ్గుడెంలో బుధవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కిషోర బాలికలకు, గర్భిణనులు, బాలికలకు చిరు ధాన్యాలు, పోష్టికాహారం, పెరటి తోటల పెంపకంపై అంగన్‌వాడీ టీచర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కూరగాయలు, ఆకుకూరలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. రక్తహీనతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడె చుక్కమ్మ, అంగన్‌వాడీ టీచర్ అమిలి శివమ్మ, పాఠశాల హెచ్‌ఎం రవి, ఏఎన్‌ఎం పుష్ప, ఆశ వర్కర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: చిరుధాన్యాల వంటకాలతో పోషకహార లోపాన్ని నివారించవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. మండలంలోని జూకల్‌లో బుధవారం పోషణ్ పక్వాడాలో భాగంగా మహిళలు, బాలింతలకు అవగాహన కల్పించారు. మహిళల్లో, బాలికల్లో, పిల్లలలో పోషకాహారలోపాన్ని, రక్తహీనతను తగ్గించేందుకు తీసుకోవలసిన చిరుధాన్యాల వంటకాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. జూకల్ ఎస్సీ బాలికల హాస్టల్‌లో పోషణ పక్షం వేడుకలను హాస్టల్ పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దశరథం, రాజయ్య, అంగన్‌వాడీ టీచర్లు కరుణ, రజిత, సరిత, కవిత హాజరయ్యారు.



పలిమెలలో..



కాటారం: చిన్నారులకు అన్నప్రాసన చేయిస్తున్న సీడీపీఓ రాధిక

పోషణ పక్షోత్సవాలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల, అన్నారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా బాలింతలకు, గర్భిణీలకు, కిశోర బాలికలకు తీసుకోవాల్సిన చిరుధాన్యాలపై బుధవారం అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, సర్పంచులు లస్మయ్య, రమాదేవి, ఎంపీటీసీ దుర్గయ్య, కార్యదర్శులు సమ్మయ్య, మంజూర్, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుశీల, నిర్మల, అనీల్, రమేష్, పలుగుల, అన్నారం అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, శ్రీలత, స్వరూప, శైలజ, ఏఎన్‌ఎం విజయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్వాడా

టేకుమట్ల: మండలంలోని మందలోరిపల్లిలో సర్పంచ్ కట్కూరి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజ మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తిరుమల, బిందు, భాగ్యలక్ష్మి, చంద్రకళ, నిర్మల, ఆయాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కాటారం: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక, సూపర్‌వైజర్ అరుణ అన్నారు. మండల కేంద్రంలోని గారెపల్లి అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు బయ్యారం, అంకుషాపూర్, కొత్తపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని సుందరాజ్‌పేట, నాయకపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు భీమేశ్వర్, సనత్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, శ్రీలత, సులోచన, అమ్మక్క, శ్యామల, ప్రేమలత, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో..

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్, బావుసింగ్‌పల్లి గ్రామపంచాయతీల అంగన్‌వాడీ టీచర్లు సంయుక్తంగా పెద్దపూర్‌లో బుధవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఅంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అరుణ , పరిపాటి రజిత హాజరయ్యారు. కార్యక్రమంలో పెద్దాపూర్ ఉపసర్పంచ్ మామిండ్ల భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు గట్టు ప్రవళిక, తోడేటి సునీత, వడ్లకొండ సునీత, రజిత, మామిండ్ల విజయలక్ష్మి, వెంకట రమాదేవి, అజ్మీరా వనిత, కండెల లక్ష్మి పాల్గొన్నారు.



పలుగులలో సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



మల్హర్: అవగాహన కల్పిస్తున్న రాధిక



మహాముత్తారం: మీనాజీపేటలో..

ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యార సుజాత అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు రూ.కోటి 54 లక్షలతో పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ఒకే వేదికగా పరిష్కరించునే సమావేశమే సర్వసభ్య సమావేశం అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనం ఉండటం చాలా అవసరమని అన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో నీటి కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటివరకు మండలంలో దాదాపు 15,000మందికి కంటి పరీక్ష నిర్వహించుకోగా 13,000 మందికి అద్దాలు వచ్చాయని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వ్యవసాయ క్షేత్రాలకు కొత్త కనెక్షన్లలో జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు ఇవ్వాలని చెప్పారు. అనంతరం 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, సొసైటీ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వరరావు, ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దార్ సుమన్, ఎంపీఓ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ పరిశీలన



పలిమెల: శిబిరంలో పరిశీలిస్తున్న సర్పంచ్

పలిమెల : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పుష్పలత బుధవారం పరిశీలించారు. అధికారులకు, పరీక్షలు చేసుకునే వారికి ఎలాంటి అసౌకర్యాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎలాంటి సమాచారం అందించినా తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని కొండపేట గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఉప సర్పంచ్ రాజశ్రీ అన్నారు. కొండపేటలో చేపడుతున్న కంటి వెలుగు–2 కార్యక్రమాన్ని రాజశ్రీ బుధవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి కుమారస్వామి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

టేకుమట్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని సర్పంచ్ కొలిపాక రాజయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఎంపేడులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంగి రవి, డాక్టర్ రవి, పంచాయతీ కార్యదర్శి స్వామి, ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న సర్కార్



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను తెలంగాణ ప్రభుత్వం అణచివేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలో తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రశ్నించే నాయకులపై, విలేకరుల మీద కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వం తీన్మార్ మల్లన్న మీద పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, బట్టు కరుణాకర్, నగునూరి రజినీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

టేకుమట్ల: విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు కుర్రె ప్రవీన్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు. ఇంటర్‌లో నచ్చిన సబ్జెక్టును ఎంచుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. భవిష్యత్‌లో మంచిస్థాయిలో నిలబడి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ పాలాల సరోత్తంరెడ్డి, ఆది రఘు, ఉపాధ్యాయులు ప్రకాష్, సదానందం, ఆనంద్, రంగారెడ్డి, మోసెస్, రూపశ్రీ, చైతన్యరెడ్డి, వింధ్యారాణి, రహీమా, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



చిట్యాల: పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న జెడ్పీటీసీ సాగర్

మల్హర్: మండలంలోని వల్లెకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ నూకల మహేందర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులను బుధవారం ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుంచి జరుగునున్న పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల: త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని నైన్‌పాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఇతర పరీక్ష సామగ్రిని జెడ్పీటీసీ సాగర్ అందించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ చైర్మన్ నందికొండ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమికి ఆలయాల ముస్తాబు



మహదేవపూర్: వేడుకలకు సిద్ధమైన ఆలయం



మొగుళ్లపల్లి: రంగాపూర్ గ్రామంలో..

మహదేవపూర్: మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ మందగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి మండపాన్ని సిద్ధం చేశారు. గుడి మొత్తానికి రంగులు అద్దారు. చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు, పూజారి నవీన్ తెలిపారు.

మొగుళ్లపల్లి: శ్రీరాముని కల్యాణ మహోత్సవాలకు మండలంలోని ఇస్సిపేట, మొగుళ్లపల్లి, పోతుగల్లు గ్రామాల్లో ఆలయాలు ముస్తాబవుతున్నాయి.

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి.కాగా,బుధవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాపూర్ణాహుతి, ధ్వజ అవరోహణము పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమారస్వామి, లింగారావు, సంతోష్ గౌడ్ ఉన్నారు.

రాహుల్ గాంధీపై కేసులు ఉపసంహరించుకోవాలి

● అంబేడ్కర్ సెంటర్‌లో మోదీ దిష్టిబొమ్మ దహనం



మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని, పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటువేయడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలైన ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్‌లో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య నాయక్ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య నాయక్ మాట్లాడారు. బ్యాంకుల నుంచి అప్పు తీసుకొని విదేశాలకు పారిపోయిన వారిని దొంగలు అనడం రాహుల్ చేసిన తప్పా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకుల అవినీతిపై విచారణ చేపట్టాలని రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో డిమాండ్ చేయగా, వారి బండారం బయటపడుతుందని రాహుల్‌పై కేసుపెట్టి, అనర్హత వేటు వేశారన్నారు. రాహుల్ గాంధీపై పెట్టిన కేసు ఉపసంహరించుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి, ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, సంఘాల నాయకులు నవీన్, కరుణాకర్, రాజేష్, విజేందర్, రజనీకాంత్, సురేష్, సదానందం, వెంకటేష్, ప్రేమ్ కుమార్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

పలిమెల : ఉపాధి హామీ పనులపై బుధవారం ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 1 నుంచి ఉపాధి హామీ పనికి రావాలని, అన్ని గ్రామాల్లో 100 మందికి తగ్గకుండా కూలీలు పనిచేయాలని, హరితహారంలో నాటిన మొక్కలకు నీళ్లు పోసి బతికించాలని, పనిచేసిన కూలీలకు 15 రోజుల్లో వేతనాలు అందేలా చర్యలు చేయాలనే ఏజెండా అంశాల పై సమీక్షించి తీర్మానించినట్లు తెలిపారు. ఏపీఓ సునిత, ఈసీ శ్రీకాంత్ పాల్గొన్నారు.


ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆంజనేయులు

మహాముత్తారం: ఏప్రిల్ నుంచి ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నర్సరీల్లో మొక్కలు 100శాతం మొలకెత్తే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ బ్యాగ్‌లు ఉంటే స్థానిక విత్తనాలు నాటాలని ఉదయం సాయంత్రం నీళ్ల పట్టించి కలుపు మొక్కలను తొలగించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం పనులను పూర్తి చేయాలన్నారు. 23వ విడత సామాజిక తనిఖీ బృందం సభ్యులు వస్తున్నందున 2021 నుంచి 2023 వరకు చేపట్టిన పనులకు సంబంధించిన అన్ని రికార్డులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం ఇచ్చిన సిమ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

చిట్యాల: మండలంలోని జుకల్ గ్రామానికి చెందిన లెక్కల పూజ, దేవేందర్ రెడ్డిలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ బుధవారం పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జుకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీ జంబుల తిరుపతి, కొడరి రవి, ఉప సర్పంచ్ ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.